


# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాల్లో సంచలనాలు సృష్టిస్తున్న మన దునియా మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాలు, మండలాలు మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేయుటకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9490056011, 9603969335



సంపుటి : 3 | సంచిక : 275 | జూన్ 2 మంగళవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-








**మన దునియా,ములుగు జిల్లా: జూన్ 01**

తెలంగాణ రాష్ట్రంలో ఉదయం ఆరుగంటలకు వివిధ ప్రభుత్వ శాఖలు జిల్లా కలెక్టర్ నుంచి మండల స్థాయి అధికారుల వరకు, అలాగే వివిధ ప్రభుత్వ కార్పొరేషన్లు, మిషన్ భగీరథ, విద్యుత్ సంస్థలు, రెవెన్యూ, ఆరోగ్య, పోలీస్, పంచాయతీరాజ్, ఇరిగేషన్, మైనింగ్, ఎక్సైజ్, తదితర శాఖల్లో వేలాది అద్దె వాహనాలను డ్రైవర్ సిద్ధం చేసి ఎదురుచూస్తూ సేవలందిస్తున్నారని, ప్రభుత్వ యంత్రాంగం గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర రాజధాని వరకు సమర్థవంతంగా పనిచేయడంలో ఈ వాహనాల పాత్ర కీలకం. అయితే ప్రభుత్వానికి నిరంతరం సేవలందిస్తున్న అద్దె వాహన యజమానులు నేడు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జగమెరిగిన సత్యం.

(మిగతా 2వ పేజీలో..)

## నెల రోజుల్లోనే ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేలా కొత్త సాంకేతికత తీసుకువస్తాం: రేవంత్ రెడ్డి

**కొమురంభీమ్ జిల్లాలో సీఎం పర్యటన**

**కొరారి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ గృహప్రవేశంలో పాల్గొన్న సీఎం**

**రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి పైలాన్ ఆవిష్కరణ**

నెల రోజుల్లోనే ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేలా కొత్త సాంకేతికతను తీసుకువస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొమురంభీమ్ అసిఫాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి ఈరోజు పర్యటించారు. కోరారి

(మిగతా 4వ పేజీలో..)



## తెలంగాణ ఆవిర్భావ దినోత్సం సందర్భంగా పోలీసులకు పతకాలు

**విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ చీఫ్‌కు సర్వోన్నత పోలీసు పతకం**

**భద్రాద్రి కొత్తగూడెం రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ రవి, చెర్ల సీఐ రాజులకు శౌర్య పతకాలు**

**16 మందికి మహోన్నత సేవా పతకాలు**




(మిగతా 2వ పేజీలో..)

## హైదరాబాద్ సభపై పవన్ కల్యాణ్‌కు పొన్నం ప్రభాకర్ అల్టిమేటం.. క్షమాపణ చెప్పాకే అడుగుపెట్టాలని డిమాండ్!

**హైదరాబాద్‌లో జనసేన 'నవనిర్మాణ సభ'**

**తెలంగాణ ఏర్పాటును పవన్ తీవ్రంగా వ్యతిరేకించారన్న పొన్నం**

**హైదరాబాద్‌లోనే పవన్ ఎందుకు సభ పెడుతున్నారని ప్రశ్న**

హైదరాబాద్‌లో జనసేన అధినేత, ఏపీ పవన్ కల్యాణ్ నిర్వహించ తలపెట్టిన 'నవనిర్మాణ సభ'పై తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం



ప్రభాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని తన క్యాంప్

(మిగతా 4వ పేజీలో..)

## దశాబ్దాల కల సాకారం.. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం

**ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల సాకారం.. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రారంభం**

**విజయవాడ, గుంటూరు, గుంతకల్, విశాఖపట్నం డివిజన్లతో 18వ రైల్వే జోన్‌గా ఏర్పాటు**

**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లాలో ఘనంగా సంబరాలు**

**1980ల నుంచి సాగిన ఉద్యమం ఫలించిందని, ఇది చరిత్రాత్మక మైలురాయి అని నేతల హర్షం**

**ఈ జోన్‌తో ప్రాంతీయ అభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అంచనా**

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సం సందర్భంగా పోలీసులకు పతకాలు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, ఉత్తమ సేవలు అందించిన 632 మంది పోలీసులు, అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం పతకాలను ప్రకటించింది. ఈ మేరకు ఈరోజు వారి పేర్లను ప్రకటించింది. విశిష్ఠ, అత్యుత్తమ మరియు ఉత్తమ సేవలకు గుర్తింపుగా, పోలీస్, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, అవినీతి నిరోధక బ్యూరో, ప్రత్యేక రక్షణ దళం, అగ్నిమాపక సేవల విభాగాలకు చెందిన సిబ్బందిని వివిధ పతకాలకు ఎంపిక చేశారు. తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ చీఫ్ ప్రతాప్‌కు సీఎం సర్వోన్నత పోలీసు పతకం దక్కింది. భద్రాద్రి కొత్తగూడెం రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ రవి, చెర్ల సీఐ రాజులకు తెలంగాణ పోలీస్ శౌర్య పతకాలను ప్రకటించారు. ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ సంపత్, గ్రేహౌండ్స్‌లోని మరో ఏడుగురిని శౌర్య పతకాలు వరించాయి. 16 మందికి మహోన్నత సేవా పతకాలు, 94 మందికి ఉత్తమ సేవా పతకాలు, 50 మంది కఠిన సేవా పతకాలు, మరో 461 మంది సేవా పతకాలు అందుకోనున్నారు.

## నెల రోజుల్లోనే ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేలా కొత్త సాంకేతికత తీసుకువస్తాం: రేవంత్ రెడ్డి

గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి పైలాన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, అర్హులైన వారందరూ ఇళ్లను నిర్మించుకోవాలని అన్నారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇళ్లను ఇచ్చినట్లు చెప్పారు. త్వరలో రాష్ట్రం మొత్తంలో ప్రారంభించే ఇళ్లకు ఆదివాసీ ప్రాంతం నుంచే లక్ష ఇళ్లను ప్రారంభిస్తామని అన్నారు.

## దశాబ్దాల కల సాకారం.. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల చిరకాల స్వప్నం ఎట్టకేలకు సాకారమైంది. విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటైన దేశ 18వ రైల్వే జోన్ 'దక్షిణ కోస్తా రైల్వే' (రాజశీ=) సోమవారం అధికారికంగా తన కార్యకలాపాలను ప్రారంభించింది. ప్రత్యేక రైల్వే పరిపాలన, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలు నెరవేరాయి. ఈ చరిత్రాత్మక పరిణామంతో ఆంధ్రప్రదేశ్, ముఖ్యంగా ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఒక కొత్త శకానికి నాంది పలికినట్లయింది.

కొత్త జోన్ స్వరూపం ఇదీ..

దక్షిణ మధ్య రైల్వే (రాజ=) మరియు ఈస్ట్ కోస్ట్ రైల్వే (జుజశీ=) జోన్లలోని కొన్ని భాగాలను పునర్వ్యవస్థీకరించి ఈ కొత్త జోన్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, గుంతకల్ డివిజన్లు ఉన్నాయి. మొత్తం 385 రైల్వే స్టేషన్లతో విస్తరించి ఉన్న ఈ జోన్‌లో 62,000 మంది సిబ్బంది పనిచేయనున్నారు. వార్షికంగా సుమారు రూ.15,500 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా. సాధారణ రోజుల్లో 500 ప్యాసింజర్ రైళ్లు, 800 గూడ్స్ రైళ్లను నడపనుంది. విశాఖపట్నం, గంగవరం, కృష్ణపట్నం, కాకినాడ, త్వరలో రానున్న మూలపేట పోర్టులను అనుసంధానించడం ద్వారా ఈ జోన్ సరుకు రవాణా, మల్టీమోడల్ లాజిస్టిక్స్‌కు ఊతమివ్వనుంది.

సంబరాల్లో నేతలు, ప్రజలు

కొత్త రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం కావడంతో ఉత్తరాంధ్ర వ్యాప్తంగా ప్రజలు, రాజకీయ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సోమవారం శ్రీకాకుళం జిల్లాలోని పలు రైల్వే స్టేషన్లను స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి సందర్శించి, ప్రజల ఆనందంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రారంభం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ముఖ్యంగా ఉత్తరాంధ్ర వాసులకు ఒక భావోద్వేగపూరితమైన, చిరకాల కల నెరవేరిన చారిత్రక ఘట్టం" అని తన 'ఎక్స్' ఖాతాలో పేర్కొన్నారు. ఇచ్ఛాపురం సమీపంలో ఏర్పాటు చేసిన స్వాగత ఫలకాన్ని చూసినప్పుడు కలిగిన ఆనందం మాటల్లో చెప్పలేనిదని, ఈ మైలురాయికి గుర్తుగా మొక్కలు నాటినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఈ జోన్ ఉత్తరాంధ్ర రవాణా ముఖచిత్రాన్ని మారుస్తుందని, కొత్త ఉపాధి అవకాశాలకు మార్గం సుగమం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

సుదీర్ఘ పోరాట చరిత్ర విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ 1980ల నుంచే బలంగా వినిపిస్తోంది. ఈ పోరాటంలో తాను విద్యార్థి దశ నుంచే పాల్గొన్నానని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ గుర్తుచేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ, "దక్షిణ మధ్య రైల్వే ఏర్పడినప్పుడు తెలుగు మాట్లాడే ప్రాంతాలను చెన్నై కేంద్రంగా ఉన్న దక్షిణ రైల్వే నుంచి మార్చారు. కానీ, వ్యూహాత్మకంగా కీలకమైన వాల్తేరు డివిజన్‌ను కోల్‌కతా కేంద్రంగా ఉన్న సౌత్ ఈస్టర్న్ రైల్వే పరిధిలోనే ఉంచారు. ఆ తర్వాత 1997లో భువనేశ్వర్ కేంద్రంగా ఈస్ట్ కోస్ట్ రైల్వే ఏర్పడినప్పుడు వాల్తేరు డివిజన్‌ను దాని కిందకు తెచ్చారు. దీనివల్ల ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకు నష్టం, నియామకాల్లో వివక్ష, ప్రయాణికుల సమస్యలపై నిర్లక్ష్యం వంటివి పెరిగాయి. దీంతో ప్రత్యేక జోన్ డిమాండ్ మరింత బలపడింది," అని వివరించారు. ఈ డిమాండ్ సాధన కోసం బీజేపీ, ఇతర పార్టీలతో కూడిన జాయింట్ యాక్షన్ కమిటీ (జీూజ) ఆధ్వర్యంలో ఎన్నోసార్లు రైల్వే మంత్రులకు వినతిపత్రాలు సమర్పించామని, 2010 మార్చి 20న విశాఖలో భారీ రైల్ రోకో నిర్వహించామని గుర్తు చేసుకున్నారు.2014లో రాష్ట్ర విభజన సమయంలో నాటి యూపీఏ ప్రభుత్వం విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ హామీ ఇచ్చింది. అయితే, 2019లో కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కొత్త జోన్ ఏర్పాటును ప్రకటించింది. గత ఏడాది జూన్‌లో సందీప్ మాథుర్‌ను కొత్త జోన్‌కు జనరల్ మేనేజర్‌గా నియమించారు. ఎట్టకేలకు దశాబ్దాల పోరాటం, ఎందరో నాయకులు, ప్రజాసంఘాల కృషి ఫలించి, ఉత్తరాంధ్ర చిరకాల వాంఛ నెరవేరింది. ఈ జోన్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర ఆర్థిక పరివర్తనకు, రాష్ట్ర అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# తెలంగాణలో ప్రభుత్వ అద్దె వాహన యాజమాన్యుల ఆవేదన బిల్లుల పెండింగ్.!

**నెలల తరబడి బిల్లులు పెండింగ్:**

అద్దె వాహన యజమానులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య బిల్లుల చెల్లింపుల్లో జాప్యం, కొన్ని శాఖల్లో మూడు నుంచి ఆరు నెలల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉండగా, మరికొన్ని చోట్ల ఏడాది వరకు బకాయిలు పేరుకుపోయినట్లు యజమానులు చెబుతున్నారు. వాహనం నడిపిన వెంటనే డీజిల్ బంక్ యజమాని డబ్బులు అడుగుతాడని, ఫైనాన్స్ సంస్థలు నెలసరి వాయిదాలు కోరుతాయని, బీమా, పన్నులు, మరమ్మతుల ఖర్చులు కూడా తప్పడం లేదని, కానీ ప్రభుత్వం నుంచి బిల్లులు సమయానికి రాకపోవడంతో యజమానులు అప్పుల పాలవుతున్నారని ఈ సందర్భంగా స్పష్టంగా కనిపిస్తోందని విశ్లేషకులు అంటున్నారు.

**పెరిగిన ఇంధన ధరలు.! పాత అద్దె రేట్లు..!!**

గత కొన్నేళ్లలో డీజిల్, పెట్రోల్ ధరలు భారీగా పెరిగాయని, వాహనాల విడిభాగాలు, టైర్లు, ఇంజిన్ ఆయిల్, బీమా ప్రీమియాలు కూడా గణనీయంగా పెరిగాయని, కానీ అనేక శాఖల్లో ఇప్పటికీ పాత 2017 సంవత్సరం నాటి అద్దె రేట్లే అమలవుతు ఉండడం విడ్డూరంగా ఉందని, ప్రస్తుత పరిస్థితుల్లో వాహన నిర్వహణ ఖర్చులు పెరిగినా అద్దె రేట్లలో మార్పులు లేకపోవడం వల్ల యజమానులకు లాభాలు రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు అయితే నష్టాలను భరిస్తూ కేవలం ఒప్పందాలు చేసుకుందుకు మాత్రమే వాహనాలు నడుపుతున్న పరిస్థితి నెలకొంది.

**బ్యాంకుల రుణాల భారం:**

అనేక మంది యువకులు, మధ్యతరగతి కుటుంబాలు, బ్యాంకు రుణాలు తీసుకొని వాహనాలు కొనుగోలు చేసి, ప్రభుత్వానికి అద్దెకు ఇచ్చారు. బిల్లులు సకాలంలో రాకపోవడంతో ఈఎంఐలు చెల్లించలేక బ్యాంకుల ఒత్తిడిని తట్టుకోలేకపోతున్నారు. కొన్ని సందర్భాల్లో రుణ బకాయిల కారణంగా వాహనాలను స్వాధీనం చేసుకునే పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయని యజమానులు చెబుతున్నారు. ప్రభుత్వానికి సేవలందిస్తున్నప్పటికీ ఆర్థిక భద్రత లేకపోవడం వల్ల వారి ఆందోళనకు కారణమవుతోందని చెప్పవచ్చును.

**డ్రైవర్ల సంక్షేమం కూడా ప్రశ్నార్థకం:**

వాహన యజమానులతో పాటు డ్రైవర్లు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిర్దిష్ట పని గంటలు లేకుండా ఎక్కువ సమయం విధులు నిర్వహించాల్సి వస్తోందని, అనేక ప్రాంతాల్లో డ్రైవర్లకు కనీస వేతనాలు, బీమా, ఆరోగ్య భద్రత వంటి సదుపాయాలు అందడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి, ప్రభుత్వ సేవల కోసం రాత్రింబవళ్లు పనిచేసే డ్రైవర్ల సంక్షేమంపై కూడా ప్రత్యేక దృష్టి అవసరముందని సంఘాలు కోరుతున్నాయి.

**టెండర్ విధానంలో మార్పులు అవసరం:**

ప్రస్తుతం అమలవుతున్న కొన్ని టెండర్ నిబంధనలు చిన్న వాహన యజమానులకు ఇబ్బందికరంగా మారుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పెద్ద ఏజెన్సీలు మాత్రమే టెండర్లలో పాల్గొనే పరిస్థితి ఏర్పడుతుండటంతో, వ్యక్తిగత వాహన యజమానులు అవకాశాలు కోల్పోతున్నారని, చిన్న యజమానులకు కూడా సమాన అవకాశాలు కల్పించే విధంగా టెండర్ విధానంలో సంస్కరణలు తీసుకురావాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**తక్షణమే ప్రభుత్వం స్పందించాల్సిన సమయం ఇది:**

ప్రభుత్వ అద్దె వాహనాలపై ఆధారపడి వేలాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. వీరి సమస్యలు కేవలం ఒక వృత్తికి సంబంధించినవి మాత్రమే కాదు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, ఉపాధి, రవాణా రంగానికి కూడా ఇవి ముడిపడి ఉన్నాయని చెప్పవచ్చును.

1, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి.

2, ఇంధన ధరలకు అనుగుణంగా అద్దె రేట్లను సవరించాలి.

3, డ్రైవర్లకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి.

4, బ్యాంకు రుణాల చెల్లింపులకు ప్రత్యేక సహాయ చర్యలు చేపట్టాలి.

5, టెండర్ విధానంలో పారదర్శకత పెంచాలి.

6, వాహన యజమానుల సంఘాలతో చర్చలు జరిపి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి.

ముగింపు:

ప్రభుత్వ యంత్రాంగం సజావుగా నడవడంలో అద్దె వాహనాల పాత్ర అత్యంత కీలకమైనదని, అధికారులను గమ్యస్థానాలకు చేర్చడం నుంచి అత్యవసర సేవల వరకు ఈ వాహనాలు ప్రభుత్వానికి వెన్నెముకలా నిలుస్తున్నాయని, అలాంటి పరిస్థితుల్లో అద్దె వాహన యజమానులు, డ్రైవర్లు ఆర్థిక కష్టాల్లో కూరుకుపోవడం ఆందోళనకర విషయం. వారి సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి, త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉంది. లేకపోతే ఈ రంగం సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందని వాహన యజమానులు హెచ్చరిస్తున్నారు.

# హైదరాబాద్ సభపై పవన్ కల్యాణ్‌కు పొన్నం ప్రభాకర్ అల్టిమేటం.. క్షమాపణ చెప్పాకే అడుగుపెట్టాలని డిమాండ్!

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పిన తర్వాతే ఇక్కడ సభ పెట్టుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును గతంలో పవన్ కల్యాణ్ తీవ్రంగా వ్యతిరేకించారని మంత్రి పొన్నం గుర్తుచేశారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు తాను 11 రోజుల పాటు అన్నం ముట్టలేదని పవన్ చెప్పిన విషయాలను ప్రస్తావిస్తూ... అసలు ఏ నైతిక హక్కుతో ఆయన హైదరాబాద్‌లో ఇంత పెద్ద బహిరంగ సభను నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు."తెలంగాణ దృష్టి పడితే కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోతాయి" అంటూ గతంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, భావాలను తీవ్రంగా గాయపరిచాయని పొన్నం మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై పవన్ సమాధానం చెప్పి తీరాలన్నారు. తెలంగాణలో రాజకీయ ప్రయోజనాల కోసం, ఇక్కడి ప్రజల మధ్య విభేదాలు సృష్టించి ద్వేషాన్ని నింపేందుకు పవన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీని వెనుక బీజేపీతో పవన్‌కు ఉన్న 'తెరవెనుక ఒప్పందం' స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. ఈ సభ నిజంగా అభివృద్ధి కోసమే అయితే గుజరాత్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు లేదా కేరళలో పెట్టుకోవచ్చు కదా... కేవలం హైదరాబాద్‌లోనే ఎందుకు పెడుతున్నారని మంత్రి ప్రశ్నించారు. ఏపీ ప్రజలు పవన్‌కు బాధ్యతాయుతమైన పదవి ఇచ్చారని, తెలంగాణ రాజకీయాల్లో జోక్యం చేసుకోకుండా... వైజాగ్ స్టీల్ ప్లాంట్ వంటి ఆంధ్రప్రదేశ్ సమస్యలపై దృష్టి పెడితే మంచిదని హితవు పలికారు. పవన్ గనుక క్షమాపణ చెప్పకపోతే తెలంగాణ ప్రజలు ఈ సభను తీవ్రంగా వ్యతిరేకిస్తారని హెచ్చరించారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# సంగెం మండల ఉపసర్పంచ్ల ఫోరం మండల స్థాయి సమావేశం

**సంగెం మన దునియా జూన్ 1**





ప్రజా సమస్యల పరిష్కారంలో ఉప సర్పంచ్ లు ముందంజలో ఉండాలి దండా నరేష్ (వరంగల్ జిల్లా అధ్యక్షులు ఉప సర్పంచుల ఫోరం) నేడు సంగెం మండల కేంద్రంలో గల గౌడ కమ్యూనిటీ హాల్ నందు ఉప సర్పంచుల ఫోరం మండల స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు దండా నరేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు బోట్ల కార్తీక్ సూచనల మేరకు సంగెం మండల ఉప సర్పంచుల మండల స్థాయి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా దండా నరేష్ హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల సమస్యలు పరిష్కరించడం లో ఉప సర్పంచ్ లు ముందంజలో ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఉప సర్పంచ్ ల ఐక్యతకు క్షేత్ర స్థాయిలో ఉప సర్పంచుల ఫోరం నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ ఈ సందర్భంగా నరేష్ పిలుపునిచ్చారు.అనంతరం ఉప సర్పంచులను ఉద్దేశించి నరేష్ మాట్లాడుతూ సర్పంచ్ లతో పాటు ఉప సర్పంచ్ లకు కూడా ప్రత్యేక విధులు అప్పచెప్పాలని ఉప సర్పంచ్ లకు గౌరవ వేతనం ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం ఉప సర్పంచుల ఫోరం సంగెం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు దండా నరేష్ తెలిపారు.మండల అధ్యక్షుడు గా సంగెం గ్రామానికి చెందిన ఆగపాటి రాజుని ఏకగ్రీవంగా అన్ని గ్రామాలకు చెందిన గౌరవ ఉప సర్పంచులు ఎన్నుకోవడం జరిగింది...వర్కింగ్ ప్రెసిడెంట్ గా న్యాల ఉమేష్ యాదవ్ వెంకటాపురం), ప్రధాన కార్యదర్శిగా గుమ్మడి సంపత్ (గావిచర్ల),ఉపాధ్యక్షుడిగా సోలగుడి ప్రవీణ్ (తీగరాజు పల్లి),మరో ఉపాధ్యక్షుడిగా బొమ్మ కోటేశం(పల్లారగూడ),సహాయ కార్యదర్శిగా గాయపు రవీందర్ రెడ్డి (కాట్రపల్లి),అధికార ప్రతినిధిగా ఏనబోతుల గోవర్ధన్ (కుంటపల్లి),కోశాధికారిగా బానోతు లలిత (పోచమ్మ తండా),కారదర్శిగా వాసం రాజు (గాంధీ నగర్), కార్యదర్శిగా నల్లతీగల మోహన్ (కాపుల కనపర్తి),కార్యదర్శిగా భూక్యా వీరన్న (బిక్కోజి నాయక్ తండా)....కార్యవర్గ కమిటి సభ్యులుగా ఏకగ్రీవకంగా ఎన్నుకోవడం జరిగింది....వీరి ఎన్నిక పట్ల నరేష్ హర్షం వ్యక్తం చేస్తూ ఎన్నుకోబడిన ఉప సర్పంచులకు నియామక పత్రాలు అందజేసి ఉప సర్పంచ్ ల హక్కుల కోసం పనిచేయాలి అని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలి అని పిలుపునిచ్చారు....

## బిజెపిలో చేరిక

**సంగెం మన దునియా జూన్ 1**



ఈరోజు సంగెం మండలంలోని తిమ్మాపురం గ్రామ టిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి పండుగ రాజుని బిజెపిలోకి ఆహ్వానించి కండువా కప్పినబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ కార్యక్రమంలో బిజెపి సంగెం మండల పార్టీ అధ్యక్షులు దామెరుపుల చంద్రమౌళి సర్పంచి బెజ్జంకి శేషాద్రి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండి రహమతుల్లా తిమ్మాపురం పోలింగ్ బూత్ అధ్యక్షులు రమణ చారి పండుగ రాజు నార్లవాయి బిజెపి నాయకుడు దామెరపుల వీరేష్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన అల్లేపు శేఖర్‌ను పరామర్శించిన భూక్యా జాన్సన్ నాయక్



**ఖానాపూర్ ఆర్సి మన దునియా ,జూన్; 1.**



ఖానాపూర్ మండలం తర్లపాడ్ గ్రామానికి చెందిన అల్లేపు శేఖర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఈరోజు నిమ్స్ ఆస్పత్రికి వెళ్లి శేఖర్‌ను పరామర్శించారు.ఈ సందర్భంగా శేఖర్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న జాన్సన్ నాయక్ , ఆయనకు మెరుగైన వైద్య సేవలు అందించి త్వరగా కోలుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యులను కోరారు. అలాగే శేఖర్ కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెబుతూ, ఈ కష్టకాలంలో తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు.బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఆయన తెలిపారు. శేఖర్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: సులువ జనార్ధన్





**ఖానాపూర్ ఆర్సి మన దునియా, జన్నారం;జూన్ 1:**

ముఖ్యమంత్రి పర్యటనల పేరుతో బీఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని బీఆర్ఎస్ జన్నారం మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్ తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసిఫాబాద్ జిల్లా పర్యటన సందర్భంగా జన్నారం మండలంలోని పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకోవడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడికి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసే హక్కు ఉందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హక్కును కాలరాస్తూ నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రజల సమస్యలను ప్రస్తావించే ప్రతిపక్ష నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోవడంతో పాటు, వాటిపై ప్రశ్నించే గొంతులను అణచివేయడానికి ముందస్తు అరెస్టులకు పాల్పడుతోందని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై పోరాడే నాయకులను పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం ద్వారా ప్రభుత్వ వైఫల్యాలు దాచిపెట్టలేరని స్పష్టం చేశారు."ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోంది. ప్రశ్నించే వారిని అరెస్టు చేయడం ద్వారా ప్రజా వ్యతిరేకతను అణచివేయలేరు. ఉద్యమాలు, ప్రజల ఆకాంక్షలు ఎప్పటికీ ఆగవు" అని సులువ జనార్ధన్ అన్నారు.ఈ సందర్భంగా పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఫజల్ ఖాన్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, వొల్లాల నర్సాగౌడ్, యువ నాయకులు బాదావత్ సాయికిరణ్, పురుషోత్తం, ఐలవేణి రవి, కొండూకురు రాజు, ప్రశాంత్ గౌడ్ ఉన్నారని తెలిపారు.ప్రభుత్వం అణచివేత ధోరణిని వీడి, ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.

## ఆదివాసీ సమగ్ర అభివృద్ధికి ఐటిడిఏ వ్యవస్థను బలోపేతం చేయాలి తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షులు వట్టం ఉపేందర్

**ఆదివాసీ అభివృద్ధికి 29 శాఖల సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి -- వట్టం ఉపేందర్**

**ఐటిడిఏ పాలక మండలి సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలి తుడుం దెబ్బ డిమాండ్**

**ములుగు జిల్లా జూన్ 01 మన దునియా**

ఏటూరునాగారం ఆదివాసీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం ఐటిడిఏ పరిధిలో పనిచేస్తున్న 29 ప్రభుత్వ శాఖలను మరింత బలోపేతం చేస్తూ గిరిజన గూడాలు మరియు గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షులు వట్టం ఉపేందర్ డిమాండ్ చేశారు ఈ మేరకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని కలిసి వినతిపత్రం అందజేసిన ఆయన ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న అన్ని ప్రభుత్వ శాఖలు ఐటిడిఏ సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ పరిధిలో సమన్వయంతో పనిచేస్తూ గిరిజనుల విద్య వైద్యం ఉపాధి తాగునీరు రహదారులు భూమి హక్కులు వ్యవసాయం వంటి రంగాల్లో వేగవంతమైన అభివృద్ధికి కృషి చేయాలని కోరారు అలాగే ప్రతి మూడు నెలలకొకసారి నిర్వహించాల్సిన ఐటిడిఏ పాలక మండలి సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి గిరిజన ప్రాంతాల సమస్యలపై సమీక్ష జరిపి పరిష్కార చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు గిరిజన సంక్షేమానికి కేటాయిస్తున్న నిధులు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో వినియోగమయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు అనంతరం ఐటిడిఏ ఏపిఓ (జనరల్) కొమరం నాగోరావు పదవీ విరమణ సభలో పాల్గొన్న వట్టం ఉపేందర్ మాట్లాడుతూ ఆదివాసీల సంక్షేమం కోసం 39 సంవత్సరాల పాటు అంకితభావంతో సేవలందించి గిరిజన సమాజం గౌరవాన్ని పొందిన అధికారిగా నాగోరావు గుర్తింపు పొందారని అన్నారు తన ఉద్యోగ జీవితమంతా ఆదివాసీ హక్కులు అభివృద్ధి సంక్షేమం పట్ల నిబద్ధతతో క్రమశిక్షణతో పనిచేసి ఆదర్శ అధికారిగా నిలిచారని కొనియాడారు ఈ కార్యక్రమంలో రమణాల లక్ష్మయ్య, పొడెం కృష్ణప్రసాద్ వట్టం జనార్దన్ చింత కృష్ణ వట్టం కన్నయ్య పూనెం బాలకృష్ణ చందా మహేష్ పొడెం నర్సింగరావు వట్టం సురేష్ ఈక జగ్గరావు తాటి నీలాద్రి, గొంది కిరణ్ ఆలం రాంబాబు కోరం సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు




## హైకోర్టు బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ -డి ఎల్ పాండు ముదిరాజ్ కు స్వాగతం పలికి, సన్మానించిన మెపా తెలంగాణ.

**మన దునియా,హైదరాబాద్:జూన్ 01**

హై కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఉపాధ్యక్షులు లు గెలిచి సోమవారం నాడు మొదటిసారి హనుమకొండ కి విచ్చేసిన సందర్భంగా మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్ ల ఆధ్వర్యంలో హనుమకొండ నక్కలగుట్ట లోని ఓ ప్రైవేట్ హోటల్ లో కలిసి సన్మానించారు. అంతకుముందు తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ ముద్దసాని సహోదరరెడ్డి గారిని, డిఎల్ పాండు ముదిరాజ్ గారు హనుమకొండ బార్ అసోసియేషన్ లో కలిసి సన్మానం చేశారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ జాతి బిడ్డలు ఇప్పుడిప్పుడే ఎదుగుతున్నారని, ఎందరో ముదిరాజ్ లకు సేవలు అందించిన పాండు ముదిరాజ్ ను యువ అడ్వకేట్ లు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.అనంతరం పాండు ముదిరాజ్ సీనియర్ అడ్వకేట్ మాట్లడుతూ నా గెలుపు కు సహకరించిన ఉమ్మడి వరంగల్ జిల్లా అడ్వకేట్స్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి, మెపా ఆద్వర్యంలో చేస్తున్న పలు సామాజిక,సేవా కార్యక్రమాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్,చేప పిల్లల వ్యాపారవేత్త బైరీ పట్టాభి, అడ్వకేట్ చెట్టబోయిన విద్యాసాగర్ ముదిరాజ్, సందీప్ ముదిరాజ్ లు పాల్గొన్నారు .



మన దునియా


మన అక్షరం - మన ప్రపంచం

## తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి భారీ చేరికలు

**భువనగిరిలో జరిగే జులై 5న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి..**

**బీసీ రాజ్యాధికారమే లక్ష్యం..!**

**టీఆర్పీ వివిధ అనుబంధ సంఘాల కమిటీ నియామకం..**




**మన దునియా:జనగామ జిల్లా: జూన్ 01**

జనగామ జిల్లా: తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ లోకి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామలో వివిధ పార్టీలకు గట్టి షాక్ ఇస్తూ.. ఆ పార్టీలకు గుడ్ బై చెప్పి ఈరోజు టీఆర్పీ కార్యాలయంలో జరిగిన చేరికల కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికారం పార్టీలో వారందరూ చేరారు.. చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు కట్లసదానందంఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ..తెలంగాణగడ్డపై బహుజనుల ఆత్మగౌరవం మరియు రాజ్యాధికార స్థాపనే లక్ష్యంగా టిఆర్పి నిరంతరం పోరాడుతోందని అన్నారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న తమ పార్టీ సిద్ధాంతాలు నచ్చే ఇతర పార్టీల నుండి పెద్ద ఎత్తున నాయకులు తరలివస్తున్నారని కొనియాడారు. జనగామ జిల్లాలో పార్టీని గ్రామస్థాయి నుండి మరింత బలోపేతం చేయడానికి ఈ చేరికలు ఎంతో దోహదపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ నమ్మి వచ్చిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం మరియు గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు.ఇదే తరుణంలో రాబోయే జూలై 5వ తేదీన భువనగిరి జిల్లాలో నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కట్ల సదానందం పిలుపునిచ్చారు. బహుజన గళాన్ని చాటేలా జరగబోయే ఈ సభకు జిల్లా నలుమూలల నుండి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదరి సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిట్టబోయిన నరేష్, జిల్లా యూత్ అధ్యక్షులు మంద దిలీప్ ,జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్, మురళి బైండ్ల, జిల్లా మైనార్టీ అధ్యక్షులు బబ్బులు, పట్టణ అధ్యక్షులు గడ్డం కృష్ణ మరియు నూతనంగా ఎన్నికైన వారు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులుగా పానుగంటి నర్సింగారావు, జిల్లా కార్యదర్శి గాముక్క విష్ణువర్ధన్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిగా చెన్నూరూ వంశీ, పట్టణ యూత్ అధ్యక్షులు పానుగంటి కృష్ణ, పట్టణ యూత్ కార్యదర్శి ఎనగందుల ఉమేష్, అంజిత్ పాషా, జలీల్ పాషా,మరియు పార్టీలో చేరిన వారు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ సంబంధించిన ఉద్యోగ ప్రకటనలు వెంటనే విడుదల చేయాలి

**జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా రిక్రూట్మెంట్ సర్వీసెస్ బోర్డు ద్వారా వైద్య ఆరోగ్యశాఖలో నియామకాలు చేపట్టాలి**

**జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్**

**మన దునియా,హైదరాబాద్ జిల్లా:జూన్ 01**



జూన్ 02 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో ఉన్నటువంటి వివిధ ఖాళీలను భర్తీ చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా సోమవారం రోజున ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగ్ వారు మాట్లాడుతూ.... వైద్య ఆరోగ్యశాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని అన్నారు. ఎం.హెచ్.ఎస్.ఆర్.డి.బీ. అన్ని క్యాడర్లకు సంబంధించిన రిక్రూట్మెంట్ బోర్డ్ ద్వారా నియమించారనీ విషయంలో సంవత్సరాల తరబడి ఉద్యోగ ప్రకటన జూన్ రెండవ తేదీన ప్రభుత్వం ప్రకటించాలని వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ద్వారా ఏళ్ల తరబడి ఉద్యోగాలు పనిచేస్తున్న వారి ఆశలకు అడవికి కాసిన వెన్నెల లాగా అవుతుందనీ అన్నారు. నియామకాల ప్రకటన ఆలస్యం కావడంతో దాదాపు సంవత్సరాల తరబడి ఎదురుచూస్తూ వయసు పైబడి ఉద్యోగాల అర్హత కోల్పోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల్లో తీవ్ర నిరాశ నిస్పృహలతో ఎదురుచూస్తున్నారనీ వెల్లడించారు. ఫిజియోథెరపిస్ట్, సోషల్ వర్కర్, డాటా ఎంట్రీ ఆపరేటర్/అకౌంటెంట్స్, డెంటల్ టెక్నీషియన్, ఆప్తాలమిక్ ఆఫీసర్స్, ఎన్ ఆర్ సి కౌన్సిలర్స్, ఆర్. కే.ఎస్.కే. కౌన్సిలర్స్, ఎన్ సి డి కౌన్సిలర్స్, సైకాలజిస్ట్, డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్, మేల్ నర్సింగ్ ఆర్డర్ లీ, ఫిమేల్ నర్సింగ్ ఆర్డర్ లీ, ఆయుష్ ఎస్ ఎన్ ఓ , తదితరాలు పోస్టుల నోటిఫికేషన్ ప్రకటనలు జారీ చేయకుండా కాలయాపన చేయడం వల్ల అర్హులైనటువంటి ఎంతోమంది నిరుద్యోగులుగా మిగిలిపోవాల్సిన పరిస్థితి దాపురించిందని పలువురు నిరుద్యోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారనీ అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం జూన్ 2 తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నోటిఫికేషన్ విడుదల చేసి కాంటాక్ట్ వారికి మోదటి ప్రాధాన్యత తర్వాత ఔట్ సోర్సింగ్ రెండవ ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతి ఉద్యోగికి వర్తింపజేసేటట్టుగా ఉండాలని ఉద్యోగాల సంఘ నాయకులు రాష్ట్ర ఏఐటీయూసీ నాయకులు మరియు జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు..

# చెరుకూరు ధర్మవరం ఆర్ అండ్ బి రోడ్డు కోసం సిపిఎం మహాధర్నా





**పాలకులు ప్రజాప్రతినిధులు సమస్య పరిష్కారం చేయకపోతే ఆందోళన కొనసాగిస్తాం**

**మన దునియా, వాజేడు, జూన్ 1**

ప్రజా సమస్యలు పట్టించుకోవటంలో ప్రజాప్రతినిధులు విఫలం 2021 నుండి రహదారి నిర్మాణానికి అడ్డంకులు సోద్యం చూస్తున్న పాలకులు ప్రజాప్రతినిధులు సమస్య పరిష్కారం చేయాలని సిపిఎం పార్టీ ధర్నా చేశారు పాలకులు ప్రజాప్రతినిధులు సమస్య పరిష్కారం చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం డి దావూద్ అన్నారు వాజేడు మండలంలో చెరుకూరు ధర్మవరం ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో గుంతలు ఏర్పడి ఇరుకు రోడ్డులో ప్రజలు విద్యార్థులు ఉద్యోగులు వ్యాపారులు రైతులు ఇంకా అనేకమంది నానా ఇబ్బందులు పడుతున్నారు కాని ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు పట్టించుకోకుండా గాలికి వదిలేసారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ దావత్ మాట్లాడుతూ అన్నారు సోమవారం చెరుకూరు ధర్మవరం ఆర్ అండ్ బి రహదారి దిగ్బంధన కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ 2021లో ఎల్ బ్ల్యూ ఇ నిధులతో 13 కోట్ల రూపాయలు ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే మూడు కిలోమీటర్ల రోడ్డు మాత్రమే ఆపేశారు అని రోడ్డు నిర్మాణం చేపట్టాలి అంటే 47, 50,000 రూపాయలు అష్టపరిహారం ఇవ్వాలని లేని ఎడల నిర్మాణం చేపట్టేది లేదని ఆపివేశారు ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నష్టపరిహారం ఇవ్వకుండా అటవీశాఖ అధికారులతో మాట్లాడకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు అని వారు మాట్లాడుతూ అన్నారు రోడ్డు నిర్మాణం కోసం జిల్లా మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ గార్లను కలిసి విన్నవించుకున్న ఏమాత్రం ఫలితం లేదని సమస్య పరిష్కారం చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఇది ఎంతవరకు సరైనది కాదని వారు మాట్లాడుతూ అన్న ఈ మండలంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు సర్పంచులు ఎందుకని రోడ్డు సమస్యపై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళటం లేదని అటవీశాఖ చైర్మన్ ఈ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అయి ఉండి కూడా అటవీశాఖ తో ఎందుకని మాట్లాడడం లేదని సమస్య పరిష్కారం కోసం ఎందుకు స్వరోచూపడం లేదని వారు మాట్లాడుతూ అన్నారు సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ కర్రెగుట్టలలో 40 కిలోమీటర్ల రోడ్డుకు అటవీ శాఖకి ఎంత నష్టపరిహారం చెల్లించారు అటవీ శాఖ వెల్లడించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదాని అంబానీ లకు ఒక న్యాయం పేద ప్రజలకు ఒక న్యాయం అని వారు మాట్లాడుతూ ఉన్నారు పది రోజుల నుండి ఆందోళన చేస్తున్న ఈ ప్రభుత్వంకు చీమకుట్టినట్లు కూడా లేదని గ్రామపంచాయతీ తీర్మానం చేయాలని సర్పంచులకు వినతిపత్రం ఇచ్చిన ఫలితం లేదని ఫారెస్ట్ అధికారులను జిల్లా ఉన్నత అధికారులను ఎందుకని ప్రశ్నించడం లేదని సమస్య పరిష్కారం కోసం ఎందుకు ఆందోళన బాట పట్టడం లేదని వాళ్లకు ఉన్న అధికారులను ఎందుకు ఉపయోగించడం లేదని వారు మాట్లాడుతూ అన్నారు సమస్య పరిష్కారం కు పోనుకోకపోతే ఈ ప్రాంత బందుతోపాటు జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున రాస్తారోకో కార్యక్రమం సేపడతాం అని ఎట్టి పరిస్థితిలో రోడ్డు సమస్యను వదిలిపెట్టే ప్రసక్తే లేదని వారు మాట్లాడుతూ ఉన్నారు రోడ్డు సమస్య పరిష్కారం కోసం చెరుకూరు ధర్మవరం రహదారిపై శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిని బలవంతంగా పోలీసులు అరెస్టు చేయడం కార్యక్రమం విచ్ఛిన్నం చేయటం సరైనది కాదని మా శాంతియుత ఆందోళన అడ్డుకోవడం ప్రభుత్వ దుర్మార్గపు చర్య అని రఘుపతిరావు మాట్లాడుతూ అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బచ్చల కృష్ణబాబు గౌరారపు చంద్రశేఖర్ గార సదా క్రీన్ బొగట సత్యం బలుసు పార్టీ నరేష్ కురసం ప్రవీణ్ పుల్లూరు యశోద శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వాలీబాల్ టైగర్ కప్ పోటీలు నిర్వహణ







**ఖానాపూర్ ఆర్సి మన దునియా, జన్నారం ;జూన్ 1:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అటవీశాఖ ఇందన్‌పల్లి రేంజ్ ఆధ్వర్యంలో ఆదివారం వాలీబాల్ టైగర్ కప్ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. అటవీ గ్రామాల యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం, చెడు వ్యసనాలు మరియు చెడు మార్గాల నుండి దూరంగా ఉంచడం లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహించినట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎఫ్ ఆర్ వో ఇందన్‌పల్లి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, సమాజంలో క్రమశిక్షణ, ఐకమత్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో క్రీడల పాత్ర కీలకమని అన్నారు. అటవీ గ్రామాల యువత అటవీ సంరక్షణ, వన్యప్రాణుల రక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అడవులు పచ్చగా, ఆరోగ్యంగా ఉన్నప్పుడే పర్యావరణ సమతుల్యత కొనసాగుతుందని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించేందుకు ప్రతి ఒక్కరూ అటవీ సంపదను కాపాడాల్సిన బాధ్యత ఉందని ఎఫ్ఆర్వో పేర్కొన్నారు.ఈ వాలీబాల్ టోర్నీలో కలమడుగు, ఇందన్‌పల్లి, కామన్‌పల్లి, కవ్వాల్ గ్రామాలకు చెందిన జట్లు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను కనబరిచాయి. విజేతలకు అభినందనలు తెలియజేస్తూ, పాల్గొన్న అన్ని జట్లను అధికారులు ప్రోత్సహించారు. కార్యక్రమంలో రేంజ్ పరిధిలోని అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం ఎఫ్ఆర్వో మాట్లాడుతూ అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల కదలికలు ఎక్కువగా ఉంటాయని, వాహనదారులు నిర్దేశిత వేగ పరిమితులను పాటిస్తూ నెమ్మదిగా ప్రయాణించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల వన్యప్రాణులకు, ప్రజలకు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. అటవీ ప్రాంతాల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి వన్యప్రాణుల సంరక్షణకు సహకరించాలని కోరారు.

# అలుపెరుగని మలిదశ ఉద్యమ కెరటం ఆకుల సాంబరావు








**మన దునియా,నల్లబెల్లి:జూన్ 01**

సీమాంధ్ర కబంధ హస్తాల క్రింద 60 ఏళ్లుగా బందీ అయిన తెలంగాణ తల్లి ప్రత్యేక రాష్ట్ర విముక్తి కోసం మలిదశ తెలంగాణ ఉద్యమ పోరాటంలో ఒక్కొక్కరిది ఒక పందా అనే చెప్పవచ్చు. ఎందుకంటే కొందరు ఉద్యమ వీరులు ఆత్మబలిదానాలకు పాల్పడగా! మరికొందరు పోరు బిడ్డలు ఎలాగైనా తెగించి తెలంగాణ తెచ్చుకోవాలనే బలియమైన ఆకాంక్షతో ఆత్మహత్యలకు ప్రయత్నించి వికలాంగులుగా మారి విగత జీవులైనారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కొక్కరిది ఒక్క దారి ఆ దారులన్నీ తెలంగాణ రాష్ట్ర సాధన కోసమే అని చెప్పక తప్పదు. నాటి మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆకుల సాంబరావు గారి పాత్ర అలుపెరుగని ఉద్యమ కెరటం అని చెప్పవచ్చు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న లెంకాలపల్లి గ్రామానికి చెందిన చిన్న సన్నకారు రైతు అయినా ఆకుల రామస్వామి సత్తెమ్మ దంపతులకు మూడవ కుమారుడైన ఆకుల సాంబరావు బాల్యం నుండే సమాజ శ్రేయస్సు కొరకు పాటుపడేవాడు. మలిదశ తెలంగాణ ఉద్యమ పోరాటంలో నేను సైతం తెలంగాణ రాష్ట్రం కొరకు ముందుండి నడుస్తాను అంటు తెలంగాణ ఉద్యమ పోరాటం సడలకుండా అంబటి శ్రీనివాస్ నేతృత్వంలో నాన్ పొలిటికల్ జేఏసీ ఏర్పాటు చేసి నర్సంపేట అంబేద్కర్ సెంటర్లో 702 రోజుల రిలే నిరాహార దీక్షలు చేపట్టి నడుపుటలో నర్సంపేట జేఏసీ అధికార ప్రతినిధిగా విధులు నిర్వహిస్తు తనదైన శైలిలో ఉద్యమాన్ని ఉవ్వెత్తిన ఎగిసిపడే విధంగా రక్తి కట్టించడంలో సఫలీకృతుడయ్యాడు. ఎక్కడ తెలంగాణ ఉద్యమానికి సంబంధించిన సభలు, సమావేశాలు ఏర్పాటు చేసిన తన వింతైన విచిత్ర వేషధారణలతో తెలంగాణ ఎందుకు ఏర్పడాలో ప్రజలకు అర్థమయ్యే విధంగా తన అహాబవాలను ప్రదర్శించేవాడు. నల్లబెల్లి మండల కేంద్రాన్ని వేదికగా చేసుకుని కుల సంఘాలను, విద్యార్థి సంఘాలను, ఉద్యోగ సంఘాలను,మహిళా సంఘాలను ఉద్యమ బాట పట్టేందుకు అహర్నిశలు కృషి చేస్తు, పాదయాత్రలు చేసి ప్రజలను ఉద్యమ బాట పట్టించుటలో ముఖ్య భూమిక పోషించడమే కాకుండా తెలంగాణ ప్రాంతంలో అనేక చోట్ల జరిగే ఉద్యమ భారీ బహిరంగ సభలకు తన విచిత్ర వేషాధారణతో ప్రజల గుండెల్లో ఉద్యమ బలియమైన ఆకాంక్షలను మేలుకొలిపేవాడు. గల్లీ నుండి ఢిల్లీ వరకు జరిగిన అనేక ఉద్యమ కార్యక్రమాలలో తనదైన శైలిలో ఉద్యమ భావజాలాన్ని చూపించేవాడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఆనాటి ప్రభుత్వం రచ్చబండ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తే తెలంగాణ ఏర్పాటు ముఖ్యమంటు రచ్చబండ కార్యక్రమాలను రొచ్చు రొచ్చు చేసిన ఘనత ఆకుల సాంబరావు కే దక్కుతుంది. ఢిల్లీ పార్లమెంటు సాక్షిగా ఎన్నాళ్ళు ఎన్నేళ్లు ఈ పోరాటం సోనియమ్మ అంటూ ఇప్పటికైనా తెలంగాణ సంకెళ్లకు విముక్తి కలిగించమని జంతర్ వద్ద సంకెళ్లు వేసుకుని యావత్ భారతదేశం ప్రజల దృష్టి పడేవిధంగా తన నిరసనగలాన్ని ప్రదర్శించారు. అప్పట్లో ఢిల్లీలో ఆకుల సాంబరావు ప్రదర్శించిన నిరసన కార్యక్రమం ప్రముఖ నేషనల్ దినపత్రికల్లో ప్రచురితమై తెలంగాణ స్వరాష్ట్ర కాంక్ష ఇంత బలీయమైన కోరిక అనే చర్చ భారతదేశంలో మొదలైంది. మానుకోటకు వైయస్ జగన్ రాకుండా తనదైన శైలిలో అడ్డుకొనుటకు జేఏసీ లో ఉన్న తన మిత్రులతో కలిసి రాళ్లదాడిలో పాల్గొన్నాడు. పాలకుర్తి సభకు ఆనాటి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వస్తే మానవ బాంబులమై పేలుతామని బహిరంగ ప్రకటన చేసిన వ్యక్తి ఆకుల సాంబరావు గారు. పోలీసు కేసులకు సైతం విరవకుండా లాఠీలకు,తూటాలకు ఎదురు వెళ్లి నిలిచిన వ్యక్తి ఆకుల. తెలంగాణ వచ్చినంక రాకముందు కొన్ని ఏళ్ల పాటు కోర్టుల చుట్టు తన సొంత ఖర్చులతో తిరిగి వేసారి తనకున్న ఎకరం నర భూమి సైతం అమ్ముకొని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పనిచేశాడు. 2008 సంవత్సరంలో కెసిఆర్ దీక్ష అనంతరం జరిగిన పరిణామ క్రమంలో తెలంగాణ ఉద్యమ పోరాటంలోకి దిగిన ఆకుల తెలంగాణ రాష్ట్రం 2014 ఏర్పడే వరకు తన కుటుంబాన్ని వదిలిపెట్టి తెలంగాణ రాష్ట్రమే ధ్యేయంగా పనిచేసినాడు ఆకుల. ఇంతటి పోరాటపటిమను ప్రదర్శించి సర్వం కోల్పోయిన ఆకుల తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం వచ్చినంక 2017 సంవత్సరంలో ఉద్యమకారుల జీవితాలు అగమ్య గోచరంగా మారి ఆర్థికంగా నష్టపోయి చితికిపోయినాయి నా చావుకు అనుమతించండి అని మెర్సీ కిల్లింగ్ ద్వారా చనిపోతాను అలాగైనా ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని నాటి వరంగల్ జిల్లా కలెక్టర్ గారైన ఆమ్రపాలి గారికి వినతి పత్రం అందజేశారు. అయిన ఉద్యమకారుల ను అక్కున చేర్చుకొనుటలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఆసక్తి చూపలేదు. ఆరు గ్యారెంటీలలో ఉద్యమకారుల అంశాన్ని చేర్చి మరి ఎన్నికల బరిలో నిలిచిన రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వంలోకి వచ్చాడు. రెండున్నర సంవత్సరాలుగా ఉద్యమకారులు వాళ్ళ హక్కుల కోసం వివిధ సంఘాలను ఏర్పాటు చేసుకొని పోరాటం చేస్తూనే ఉన్నారు. ఎట్టకేలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు కేకే కమిటీ వేసి కమిటీ ద్వారా ఉద్యమకారులను గుర్తించి సరైన గౌరవం ఇస్తానని అంటున్నారు.మరి ఆ యొక్క కేకే కమిటీ కాలయాపన చేస్తుందా? ఉద్యమ హక్కులు నెరవేరుస్తుందా! వేచి చూడాలి. ఏది ఏమైనా ఆకుల సాంబరావు లాంటి లాంటివారు మరెందరో ఉద్యమ వీరుల పోరాట ఫలితమే ఈనాటి తెలంగాణ ఇలాంటి పోరాట యోధులను తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరువకుండ వారందరినీ సత్కరించుకోవడం ప్రజల బాధ్యతగా భావించవలసిన అవసరం ఉంది.

# కంఠమహేశ్వర ఆలయానికి ఈటల చేయూత..

**మన దునియా,నల్లబెల్లి బోలోనిపల్లి:జూన్ 01**

1500 పిట్ల మార్బుల్ విరాళం.. బోలోనిపల్లిలో హర్షాతిరేకంనల్లబెల్లి మండలం బోలోనిపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న కంఠమహేశ్వర స్వామి ఆలయానికి ప్రముఖ రాజకీయ నాయకుడు, ఈటెలరాజేందర్ అందించిన భారీ విరాళం గ్రామంలో ఆనందోత్సాహాలను నింపింది. ఆలయ నిర్మాణ పనుల కోసం ఆయన 1500 పిట్ల మార్బుల్ బండను విరాళంగా అందించడంతో గ్రామస్తులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక గౌడ కులస్తుల అభ్యర్థనతో పాటు తన మేనకోడలు పోలుదసారి ఉరిమిలా బిక్షపతి కుటుంబ సభ్యుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని ఈ సహాయం చేసినట్లు తెలిసింది. అందించిన మార్బుల్‌ను బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు భూమా నరేష్ చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ నిర్మాణానికి మరింత బలం ప్రతిష్టాత్మకంగా నిర్మితమవుతున్న కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో ఈ మార్బుల్ కీలక పాత్ర పోషించనుంది. ఆలయ ప్రాంగణం, నేల, గోడలు, అలంకరణ పనుల్లో ఈ మార్బుల్ వినియోగించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. దీంతో నిర్మాణ పనులు మరింత వేగవంతం అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.గ్రామస్తుల కృతజ్ఞతలుఆలయ అభివృద్ధికి తోడ్పాటునందించిన ఈటల రాజేందర్‌కు గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు.ఆధ్యాత్మిక కేంద్రంగా ఎదుగుతున్న బోలోనిపల్లి బోలోనిపల్లిలో నిర్మితమవుతున్న కంఠమహేశ్వర స్వామి ఆలయం భవిష్యత్తులో పరిసర ప్రాంతాల భక్తులకు ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రజాప్రతినిధులు, దాతలు ముందుకు వచ్చి సహకరించడం ఆలయ నిర్మాణానికి మరింత ఊతమిస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.“దాతల సహకారం -- భక్తుల ఆకాంక్ష -- గ్రామ ఐక్యత” అనే భావనకు ప్రతీకగా కంఠమహేశ్వర స్వామి ఆలయం రూపుదిద్దుకుంటుండటం విశేషం. గ్రామ ప్రజల సహకారం, దాతల ఉదారత, భక్తుల విశ్వాసంతో ఈ ఆలయం త్వరలోనే ఆధ్యాత్మిక క్షేత్రంగా వెలుగొందనుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మాజీ పెద్దమనిషి బోళ్ల సర్వేశం ఉప సర్పంచ్ భూమా నరేష్ పోలుదాసరి రమేష్ ముదిరాజ్ పోలుదాసరి భద్రయ్య పోలుదాసరి చిన్న రమేష్ సి ఎ బోళ్ల శ్రీనివాస్ గాదే రామచంద్ర మూర్తి, గౌడ సంఘం పెద్దమనిషి కోటగిరి దేవేందర్ గాజర్ల రాజు తదితరులు పాల్గొన్నారు



## గాంధీభవన్,కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశం

**మన దునియా**



హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశంలో హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వోడితల ప్రణవ్ పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ, పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బూత్ ఏజెంట్ల నియామకాన్ని త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, మండల కమిటీలు మరియు అనుబంధ సంఘాల కమిటీలను ఏర్పాటు చేసి పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని సూచించారు.అలాగే, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, వ్యూహాలు మరియు సూచనలను సమావేశంలో వివరించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, పార్లమెంట్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, అసెంబ్లీ కోఆర్డినేటర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గం తరఫున వోడితల ప్రణవ్ హాజరై పార్టీ బలోపేతంపై జరిగిన చర్చల్లో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన ప్రత్యేక భద్రతా అవగాహన వారోత్సవాలు.

**కేకేఓసీపీ లో కార్మికులకు అవగాహన కల్పించిన జీఎం ఎన్. రాధాకృష్ణ**

**ప్రతి ఒక్కరూ భద్రతా నిబంధనలు తప్పక పాటించాలి: జీ.ఎం**




**మన దునియా, జూన్ 01,మంచిర్యాల**

సింగరేణి కార్పొరేట్ సేఫ్టీ విభాగం ఆదేశాల మేరకు మందమర్రి ఏరియాలో ప్రత్యేక భద్రతా అవగాహన వారోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 1వ తేదీ (01.06.2026) నుండి 6వ తేదీ (06.06.2026) వరకు నిర్వహించనున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ (జీ.ఎం) ఎన్. రాధాకృష్ణ నేడు కేకేఓసీపీ ప్రాజెక్టును సందర్శించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న ఓబీ ఆఫ్‌లోడింగ్ కార్మికులను ఉద్దేశించి ఆయన భద్రతపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి సంస్థ నిర్దేశించిన భద్రతా నిబంధనలను, సేఫ్టీ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.పని ప్రదేశంలో నిరంతరం అప్రమత్తంగా ఉండడం, వ్యక్తిగత రక్షణ పరికరాలను (పి పి ఈ) సంపూర్ణంగా వినియోగించడం భారీ యంత్రాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చునని భద్రత పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన వైఖరిని కలిగి ఉండాలని, సింగరేణిలో సురక్షితమైన పని వాతావరణాన్ని ఏర్పాటు చేయడానికి ప్రతి ఉద్యోగి భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఇంచార్జి ప్రాజెక్ట్ ఆఫీసర్ రాంబాబు, మేనేజర్ రామరాజు, ఇంచార్జి ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, సేఫ్టీ ఆఫీసర్ పైడయ్య, ఎక్స్‌ప్రెస్‌వే జీఎం దినేష్ చౌదరి , పెద్ద సంఖ్యలో సింగరేణి అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## పడుకునే ముందు వాము నీటిని తాగితే ఇన్ని లాభాలా?

వామును మెత్తటి పౌడర్‌గా చేసుకుని నిల్వ చేసుకోవాలి. పంటి నొప్పితో ఇబ్బంది పడుతున్నవారు.. అర టీ స్పూన్ వాము పౌడర్, కొద్దిగా ఆలివ్ ఆయిల్, గోరువెచ్చని నీటితో కలిపి తాగితే, పంటి నొప్పిని తగ్గిస్తుంది. అంతేకాదు..నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. గోరువెచ్చని నీటిలో వాము పౌడర్ కలిపి తాగడం వల్ల నెలసరి సమయంలో మహిళలు ఎదుర్కొనే తిమ్మిర్లు, కడుపు నొప్పిని దూరం చేస్తుంది. పొత్తి కడుపు తగ్గుతుంది. ఇలా క్రమంగా వాము వాటర్ తాగుతూ ఉంటే.. బరువు కూడా తగ్గుతారు. ఇందుకోసం వాము పొడి లేదంటే, వాముని నేరుగా కూడా తీసుకోవచ్చు. వాములో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల శ్వాస కోస వ్యాధులు రాకుండా ఉంటాయి. ఒక వేళ జలుబు, దగ్గు, కఫం లాంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ నీటిని తాగడం వల్ల అవి తగ్గుముఖం పడతాయి. రాత్రి పడుకునే ముందు ఇలా గోరువెచ్చని నీటిలో వాము పౌడర్‌ని కలిపి తాగడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. సాధారణంగా కడుపు ఉబ్బరం, త్రేన్పులు, జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో ఈ వాము వాటర్ బాగా హెల్ప్ చేస్తాయి. వాముని కప్పున్నర నీటిలో వేసి మరిగించి కప్పు అయ్యే వరకూ ఉంచాలి. దీనిని ఫిల్టర్ చేసి రెగ్యులర్‌గా తీసుకుంటే బరువు తగ్గుతారు. పిల్లలకు అరుగుదల సరిగ్గా లేకపోయినా, పెద్దలు గ్యాస్ లాంటి వాటితో బాధ పడుతున్నా వాము ఔషధంగా పనిచేస్తుంది. వాముతో జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది.

మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

## తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**జూన్ 2న కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా వేడుకలు**

**జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు**





**మన దునియా,ములుగు జిల్లా:జూన్ 01**

జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ములుగు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు.




మంగళవారం కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఉదయం 8.00 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరిస్తారు.అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించి, వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.వేడుకల నిర్వహణకు సంబంధించి వేదిక, కూర్చునే ఏర్పాట్లు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సౌకర్యవంతంగా పాల్గొనేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులైన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రగతి, అభివృద్ధి, సంక్షేమ ఫలితాలను ప్రజలకు చాటిచెప్పేలా వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## అలాంటివారు ఈ పండు తినకండి!

జామ పండు.. పేదల ఆపిల్ గా పేరు దక్కించుకున్న జామ పండు అన్ని సీజన్లో విరివిగా లభిస్తుంది. దానిమ్మ పండ్లతో పోల్చుకుంటే ఖర్చు కూడా చాలా తక్కువ. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా జామ పండును ఎంతో ఇష్టంగా తింటారు. జామపండు పోషకాలకు నిలయం అని చెప్పవచ్చు. ఇకపోతే జామ పండు తినడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా లభిస్తాయి.. అయితే కొంతమందికి జామపండు పడదు. కొంతమందికి సైడ్ ఎఫెక్ట్స్ కూడా వస్తాయి. ఇంకొంతమంది ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇకపోతే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జామ పండు తినకూడదో ఇప్పుడు చూద్దాం. జామ పండు చలికాలంలో తింటే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీ పవర్ ను పెంచుతుంది. జామ పండు తినడం వల్ల రక్తపోటు తగ్గడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. జామ పండులో ఉండే విటమిన్ ఏ కంటి ఆరోగ్యాన్ని పెంచుతుంది. అలాగే శరీరానికి కావలసిన విటమిన్ డి కూడా లభిస్తుంది. ఇన్ని పోషకాలు ఉన్న జామ పండు కి కొంత మంది దూరంగా ఉండాలి.అలర్జీ సమస్యలతో బాధపడేవారు జామపండు తినకపోవడం మంచిది. అలాగే చర్మవ్యాధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధ పడే వారు కూడా జామపండు తినకూడదు. జామ పండు తింటే చర్మం పై దద్దుర్లు, మంట, వాపు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమస్యలు ఉన్నవారు జామపండుకు దూరంగా ఉండటమే మేలు అని నిపుణులు చెబుతున్నారు. అలాగే గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండాలి. జామ పండు జీర్ణం అవ్వడానికి ఎక్కువ సమయం పడుతుంది కాబట్టి జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండటమే మంచిది.

## ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావులేదు





**ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం**

**దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**

**మన దునియా ములుగు జిల్లా:జాన్ 01**


ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో జాప్యానికి తావు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు,ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 100 దరఖాస్తులు రాగా, వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 25, పెన్షన్లకు 37,ఇతర శాఖలకు సంబంధించినవి 38 దరఖాస్తులు అందాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులు బాధ్యతాయుతంగా పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ



పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని పారదర్శకంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఇంచార్జ్ ఆర్డీఓ ప్రతాప్,అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి పరిరక్షణే ప్రగతి ప్రణాళిక లక్ష్యం





**మొక్కలను నాటుదాం, ప్రకృతిని కాపాడుదాం**

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**

**మన దునియా,ములుగు జిల్లా:జాన్ 01**

ప్రకృతి పరిరక్షణే ప్రగతి ప్రణాళిక లక్ష్యమని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి ప్రకృతిని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు.ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమాల నిర్వహణ, పర్యావరణ మరియు అటవీ శాఖ కార్యక్రమాల ప్రారంభం, సమీక్షకు సంబంధించి జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశం సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. వన మహోత్సవం ద్వారా ప్రజల్లో ప్రకృతి సంరక్షణపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించి పెంచడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, యువత, ప్రజలు వన మహోత్సవ కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా మాట్లాడుతూ,ఈ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సులు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాలు, సైకిల్ ర్యాలీలు, పరిశుభ్రత కార్యక్రమాలు, పాఠశాలలు మరియు కళాశాలల్లో క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక సంస్థల సంపత్ రావు, ఇన్‌ఛార్జ్ ఆర్డీఓ ప్రతాప్, జిల్లా అధికారులు, అటవీ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పిల్లల్లో జింక్ లోపం నష్టాలు...

ప్రతి తల్లిదండ్రులకి వారి పిల్లలే ఒక ప్రపంచంగా భావిస్తూ, వారు పడిన కష్టం వారి పిల్లలు పడకూడదు అంటు,వారికి ఏమి ఇష్టమైతే ఆట వస్తువులు కొనివ్వడం,ఇష్టమైన ఆహారాలను అతిగా ఇవ్వడం, సరైన క్రమశిక్షణలో పెట్టకపోవడం వంటి వాటి వల్ల సమాజా నికి ఎంత హాని కలుగుతుందో అంతే మోతాదులో వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని గ్రహించలేకపోతున్నారు. పిల్లలకు పోషకాహార లోపాలలో తలెత్తడం వాళ్ళ వారి ఆరోగ్యం రోజురోజుకి క్షీణిస్తోందని వైద్య నిపుణులు కూడా హెచ్చరిస్తూ ఉన్నారు.మరి ముఖ్యంగా 10 మందిలో 6 మంది పిల్లలు జింక్ లోపాలతో బాధపడుతున్నారని,దాని వల్ల చాలా అనారోగ్యాలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు కూడా. రోగనిరోధక వ్యవస్థ దెబ్బ తినడం. : పిల్లలు తినే ఆహారాల్లో జింకు లోపం వల్ల,రోగాలకు కారణమైన బ్యాక్టీరియా మరియు ఫంగస్ తో సైనికుడిలా పోరాడే రోగనిరోధక వ్యవస్థ దెబ్బతింటుందని చాలా పరిశోదనాల్లో కూడా తేలింది.కావున ఇమ్యూన్ సిస్టమ్ సరిగా పని చేసేందుకు జింక్ అధికంగా ఉన్న గుమ్మడి కాయ,గుమ్మడి గింజలు,బాదాం,పాలు, అరటిపండు వంటి ఆహారాలను అధికంగా ఇవ్వడం అలవాటు చేయండి. బ్లడ్ క్లాటింగ్ అవకపోవడం..: పిల్లలు తరుచూ దెబ్బలు తగిలించుకుంటూనే ఉంటారు.కొంతమందికి బ్లడ్ కొంతసేపు వచ్చి,గాయం దగ్గర బ్లడ్ క్లాట్ అవుతుంది.కానీ జింక్ లోపం కలవారికి బ్లడ్ గడ్డ కట్టకుండా,దారాలంగా రక్తం వస్తూనే ఉంటుంది. రక్తహీనత ఏర్పడే అవకాశాలు



ఎక్కువగా ఉంటాయి.కావున పిల్లలకు బ్లడ్ క్లాటింగ్ సక్రమంగా జరగాలంటే జింకు ఉన్న ఆహారాలు ఎక్కువగా ఇవ్వడం చాలా అవసరం.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# బెంగళూరులో సంబరాలు లేవు.. నేరుగా ఇళ్లకే ఆర్సీబీ ఆటగాళ్లు!

**వరుసగా రెండోసారి ఐపీఎల్ టైటిల్ గెలిచిన ఆర్సీబీ**

**బెంగళూరులో సంబరాలు లేకుండానే ఇళ్లకు బయల్దేరిన ఆటగాళ్లు**

**డేటా ఆధారిత విశ్లేషణే విజయాలకు కారణమని వెల్లడి**

**జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించిన అనలిస్ట్ ఫ్రెడ్డీ వైల్డ్**

**ఫ్రెడ్డీ సాయంతోనే తన బ్యాటింగ్ మెరుగైందన్న కెప్టెన్ రజత్ పటీదార్**



వరుసగా రెండోసారి ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు తమ విజయాన్ని అభిమానులతో పంచుకోవడానికి కొంత సమయం పట్టేలా ఉంది. టైటిల్ గెలిచిన వెంటనే జట్టు ఆటగాళ్లు, సహాయక సిబ్బంది అహ్మదాబాద్ నుంచే నేరుగా తమ ఇళ్లకు, సెలవులకు బయల్దేరి వెళ్లనున్నారు. ఈ విషయాన్ని ఆర్సీబీ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ మో బొబాట్ సోమవారం మీడియాకు వెల్లడించారు.“దురదృష్టవశాత్తు మేమెవరమూ బెంగళూరు వెళ్లడం లేదు. నేను యూకేకు తిరిగి వెళ్తున్నాను. రజత్ తన కుటుంబంతో సమయం గడపడానికి ఇంటికి వెళుతున్నాడు. హెడ్ కోచ్ ఆండీ ఫ్లవర్ హాలిడే ప్లాన్ చేసుకున్నాడు. కాబట్టి మా అభిమానులను కలుసుకోవడానికి మరికొంత కాలం వేచి ఉండాలి” అని బొబాట్ తెలిపారు. ఒకప్పుడు ఐపీఎల్‌లో ‘అండర్ అచీవర్స్’గా ముద్రపడిన ఆర్సీబీ, 2025 నుంచి అద్భుతంగా పుంజుకుని వరుసగా రెండు టైటిళు గెలుచుకుంది. ఈ భారీ మార్పు వెనుక డేటా, అనలిటిక్స్‌తో కూడిన సమతుల్య విధానం కీలక పాత్ర పోషించిందని బొబాట్, కెప్టెన్ రజత్ పటీదార్ వివరించారు. లీడ్ అనలిస్ట్ ఫ్రెడ్డీ వైల్డ్, హెడ్ కోచ్ ఆండీ ఫ్లవర్, మెంటార్ దినేశ్ కార్తీక్ వంటి వారి ఆధ్వర్యంలో జట్టును నిర్మించడం నుంచి మ్యాచ్ వ్యూహాల వరకు ప్రతి విషయంలో డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు.“మేం కేవలం డేటాపైనే ఆధారపడం. ఆధారాలతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి ప్రాధాన్యత ఇస్తాం. ఇందులో డేటాతో పాటు నిపుణుల అనుభవం, అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుంటాం” అని బొబాట్ అన్నారు. ఈ విజయాల్లో అనలిస్ట్ ఫ్రెడ్డీ వైల్డ్ పాత్ర ఎంతో కీలకమని ఆయన ప్రశంసించారు. కెప్టెన్ రజత్ పటీదార్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. ఫాస్ట్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో తన ఆటతీరు మెరుగుపడటానికి ఫ్రెడ్డీ విశ్లేషణ ఎంతగానో ఉపయోగపడిందని చెప్పాడు. “కొందరు బౌలర్లను అర్థం చేసుకోవడంలో ఇబ్బంది పడినప్పుడు ఫ్రెడ్డీని సంప్రదించాను. అతని సూచనలు నా బ్యాటింగ్‌ను మెరుగుపరిచాయి. నా ఆటతీరులో మార్పుకు కారణం ఫ్రెడ్డీనే” అని పటీదార్ స్పష్టం చేశాడు.

# ఆర్సీబీ వరుస టైటిళ్ల రహస్యం ఇదే!: కోచ్ ఆండీ ఫ్లవర్

**2025, 2026 టైటిళ్ల మధ్య తేడాను వివరించిన కోచ్ ఆండీ ఫ్లవర్**

**గత ఏడాదితో పోలిస్తే ఈసారి జట్టులో ఆత్మవిశ్వాసం ఎక్కువని వెల్లడి**

**విరాట్, భువనేశ్వర్ వంటి సీనియర్లు ఉండటం తమకు పెద్ద బలమన్న ఫ్లవర్**

**ఆడని ఆటగాళ్లను కూడా సిద్ధంగా ఉంచడమే తమ విజయ రహస్యమని వ్యాఖ్య**

**వెంకటేశ్ అయ్యర్ ఓ గొప్ప ఉదాహరణ అని ప్రశంసలు**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) వరుసగా రెండోసారి ఐపీఎల్ టైటిల్ గెలవడం వెనుక ఉన్న రహస్యాన్ని హెడ్ కోచ్ యాండీ ఫ్లవర్ వివరించాడు. 2025లో తొలి టైటిల్ గెలిచినప్పటి ఉద్విగ్నభరిత వాతావరణానికి, 2026లో టైటిల్‌ను నిలబెట్టుకున్నప్పటి నిలకడైన ప్రదర్శనకు మధ్య ఉన్న తేడాను ఫ్లవర్ విశ్లేషించాడు. ఈసారి జట్టులో ప్రగాఢ ఆత్మవిశ్వాసం ఉండటమే తమ విజయానికి ప్రధాన కారణమని స్పష్టం చేశాడు. సోమవారం జరిగిన వర్చువల్ మీడియా సమావేశంలో ఫ్లవర్ మాట్లాడుతూ, 2024 సీజన్‌లో ఎదురైన కఠిన సవాళ్లే తమను బలోపేతం చేశాయని అన్నాడు.“2025, 2026 టైటిల్ విజయాల మధ్య కచ్చితంగా తేడాలు ఉన్నాయి. అయితే నేను 2024 సీజన్‌ను కూడా గుర్తుచేసుకోవాలి. ఆ ఏడాది తొలి అర్ధభాగంలో ఎదురైన పరాజయాలు మాలో పట్టుదలను పెంచాయి. వ్యూహాత్మకంగా కొన్ని మార్పులు చేసుకోవడానికి, ధైర్యంగా నిర్ణయాలు తీసుకోవడానికి ఆ పరిస్థితులే కారణం” అని ఫ్లవర్ తెలిపాడు. ఫ్లవర్ ఇంకా వివరిస్తూ, “2025లో తొలిసారి టైటిల్ గెలిచాం. అయితే, ఆర్సీబీకి గతంలో టైటిల్ గెలిచిన అనుభవం లేకపోవడంతో ఆ సీజన్ లో చాలా ఒత్తిడి, అనిశ్చితి ఉండేవి. కానీ ఈ ఏడాది పరిస్థితి భిన్నంగా ఉంది. గత ఏడాది టైటిల్ గెలిచిన తర్వాత జట్టులో ఆత్మవిశ్వాసం రెట్టింపు అయింది. విరాట్ కోహ్లీ, భువనేశ్వర్ కుమార్, హేజిల్‌వుడ్, కృనాల్ పాండ్యా వంటి అనుభవజ్ఞులైన ఆటగాళ్లు జట్టులో ఉండటం కోచింగ్ సిబ్బందిగా మా పనిని సులభతరం చేసింది. ప్లేఆఫ్స్‌కు వెళ్లేటప్పుడు వారిలో కనిపించిన ఆ నమ్మకమే మమ్మల్ని గెలిపించింది” అని అన్నాడు.

జట్టు సంస్కృతే విజయానికి పునాది

జట్టులో ఆడే అవకాశం రాని ఆటగాళ్లను కూడా ప్రోత్సహించడం, వారిలో స్ఫూర్తి నింపడం తమ విజయానికి కీలకమని ఫ్లవర్ అభిప్రాయపడ్డాడు. “ఒక జట్టులో యువకులు, అనుభవజ్ఞులు, వివిధ దేశాల ఆటగాళ్లు ఉంటారు. అందరినీ ఒకేతాటిపైకి తీసుకురావడం పెద్ద సవాల్. ఆడని ఆటగాళ్లకు కూడా తాము ఎదుగుతున్నామనే భావన కలిగించాలి. వారికి విలువ ఇవ్వడం చాలా ముఖ్యం. అండర్-19 ప్రపంచకప్ నుంచి వచ్చిన విహాన్ మల్హోత్రా, కనిష్క్ చౌహాన్ వంటి యువ ఆటగాళ్లు విరాట్ వంటి సీనియర్లను చూసి ఎంతో నేర్చుకున్నారు” అని వివరించాడు. ఈ విషయంలో వెంకటేశ్ అయ్యర్ అత్యుత్తమ ఉదాహరణ అని ఫ్లవర్ ప్రశంసించారు. “వెంకటేశ్ అయ్యర్ భారత్ తరఫున ఆడి, ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన అనుభవం ఉన్నా, జట్టు కూర్పు ప్రకారం కొన్ని మ్యాచ్‌లకు దూరంగా ఉండాల్సి వచ్చింది. అయినా అతను ఓపికతో ఉన్నాడు. ఫిల్ సాల్ట్ గాయంతో దూరమైనప్పుడు వచ్చిన అవకాశాన్ని అద్భుతంగా సద్వినియోగం చేసుకున్నాడు. ప్రతి మ్యాచ్‌లో కీలక పరుగులు చేసి జట్టు విజయంలో భాగమయ్యాడు. సిద్ధంగా ఉండటం అంటే ఏమిటో అతను నిరూపించాడు” అని కొనియాడాడు. సీనియర్ల పాత్రపై మాట్లాడుతూ, “విరాట్, భువీ, హేజిల్‌వుడ్ వంటి ఆటగాళ్లు ఒత్తిడిలో ప్రశాంతంగా ఉంటారు. ప్రపంచకప్ నాకౌట్ మ్యాచ్‌లు లేదా యాషెస్ వంటి పెద్ద టోర్నీలలో ఆడిన అనుభవం వారికి ఉంది. వారి ప్రశాంతత జట్టు మొత్తానికి పాజిటివ్ ఎనర్జీ ఇస్తుంది. ముఖ్యంగా గత రెండు సీజన్లలో భువనేశ్వర్ ఒత్తిడిలో అద్భుత ప్రదర్శనలు చేయకపోయి ఉంటే, మాకు ఈ విజయాలు దక్కేవి కావు. ఈ ఆత్మవిశ్వాసాన్ని వచ్చే సీజన్‌లో కూడా కొనసాగించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం” అని ఫ్లవర్ ముగించాడు.




# క్రికెట్‌లో ఐసీసీ కీలక నిర్ణయాలు.. వెలుతురు తగ్గితే పింక్ బాల్!

**టెస్టుల్లో వెలుతురు తగ్గితే పింక్ బాల్ వాడకానికి ఐసీసీ ఆమోదం**

**డ్రింక్స్ బ్రేక్‌లో కోచ్‌లు మైదానంలోకి రావొచ్చని వెల్లడి**

**సందేహాస్పద బౌలింగ్ యాక్షన్ల పర్యవేక్షణకు హాక్-ఐ వినియోగం**

**క్రికెట్ కెనడాపై సస్పెన్షన్ వేటు వేస్తూ కీలక నిర్ణయం**

అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) టెస్ట్ క్రికెట్‌లో పలు కీలక మార్పులకు ఆమోదముద్ర వేసింది. అహ్మదాబాద్‌లో జరిగిన వార్షిక బోర్డు సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయాలలో ముఖ్యమైనది, వెలుతురు మందగించినప్పుడు పింక్ బాల్ వాడకం. టెస్ట్ మ్యాచ్‌లలో వెలుతురులేమి కారణంగా ఆట నిలిచిపోకుండా, పూర్తి ఓవర్లు జరిగేలా చూడటమే ఈ ప్రయోగం ముఖ్య ఉద్దేశం. ఈ కొత్త నిబంధన ప్రకారం, టెస్ట్ మ్యాచ్ ఎప్పటిలాగే రెడ్ బాల్‌తో ప్రారంభమవుతుంది. ఒకవేళ ఆట మధ్యలో వెలుతురు తగ్గితే, ఫ్లడ్‌లైట్ల వెలుగులో పింక్ బాల్‌తో ఆటను కొనసాగించవచ్చు. అయితే, సిరీస్ ప్రారంభానికి ముందే ఇరు జట్లు దీనికి అంగీకరించాల్సి ఉంటుంది. ఉదాహరణకు, 90 ఓవర్ల ఆటలో 75 ఓవర్లు ముగిశాక వెలుతురు తగ్గితే, మిగిలిన ఓవర్లను పింక్ బాల్‌తో పూర్తి చేస్తారు. దీంతో పాటు మరికొన్ని ముఖ్యమైన నిబంధనలను కూడా ఐసీసీ ఆమోదించింది. ఇకపై డ్రింక్స్ విరామ సమయంలో హెడ్ కోచ్‌లు మైదానంలోకి వచ్చి ఆటగాళ్లతో మాట్లాడేందుకు అనుమతి ఇచ్చారు. అలాగే, బౌలర్ల సందేహాస్పద యాక్షన్‌ను పర్యవేక్షించేందుకు మ్యాచ్ అధికారులు హాక్-ఐ డేటాను ఉపయోగించుకోవచ్చు. ఇప్పటివరకు ప్రయోగాత్మకంగా ఉన్న లెగ్-సైడ్ వైడ్ల నిబంధనను శాశ్వతం చేశారు. టీ20 మ్యాచ్‌లలో 15 నిమిషాల విరామాన్ని తప్పనిసరి చేసింది. ఆట తిరిగి ప్రారంభమైనప్పుడు బ్యాట్స్‌మెన్ సిద్ధంగా ఉండాలని పేర్కొంది. మరోవైపు, నిబంధనల ఉల్లంఘన కారణంగా క్రికెట్ కెనడా సభ్యత్వంపై ఐసీసీ తక్షణమే సస్పెన్షన్ వేటు వేసింది. అయితే, సస్పెన్షన్ కాలంలోనూ కెనడా జాతీయ జట్లు ఐసీసీ ఈవెంట్లలో పాల్గొనవచ్చని స్పష్టం చేసింది. ఈ కొత్త నిబంధనలన్నీ 2026 అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. క్రికెట్ కెనడాకు సభ్యత్వాన్ని పునరుద్ధరించుకోవడానికి కొన్ని కఠినమైన షరతులు విధించింది. ఈ ప్రక్రియను ఐసీసీ నార్మలైజేషన్ కమిటీ పర్యవేక్షిస్తుంది. వారు నిర్దేశించిన మార్పులను, నిబంధనలను విజయవంతంగా అమలు చేస్తేనే క్రికెట్ కెనడా సభ్యత్వాన్ని తిరిగి పునరుద్ధరిస్తారు. అప్పటివరకు వారి సభ్యత్వం ప్రమాదంలో ఉన్నట్లేనని ఐసీసీ పరోక్షంగా సూచించింది. ఐసీసీ బోర్డు మహిళల క్రికెట్‌కు సంబంధించి కూడా కీలక నిర్ణయాలు ఆమోదించింది. ఐసీసీ మహిళల ఛాంపియన్స్ ట్రోఫీ 2027 టోర్నమెంట్ తేదీలను మార్చింది. ఈ టోర్నీని 2027 ఫిబ్రవరి 14 నుంచి 28 వరకు నిర్వహించనున్నారు. దీంతో పాటు, 2026లో ‘ఐసీసీ మహిళల ఎమర్జింగ్ నేషన్స్ ట్రోఫీ’ని ప్రారంభించనున్నట్లు బోర్డు ధృవీకరించింది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 10 జట్లు పాల్గొంటాయి. వీటిలో ఐదు పూర్తిస్థాయి సభ్య దేశాలు, ఐదు అసోసియేట్ సభ్య దేశాలు ఉంటాయి. ర్యాంకింగ్‌లు, గత టీ20 ప్రపంచకప్ క్వాలిఫికేషన్ ప్రదర్శనల ఆధారంగా జట్లను ఎంపిక చేయనున్నారు.

# ఆర్సీబీ గెలుపు సంబరాలు.. తెలుగు రాష్ట్రాల్లో అభిమానుల వీరంగం

**ఐపీఎల్ లో ఆర్సీబీ గెలుపుతో తెలుగు రాష్ట్రాల్లో మితిమీరిన సంబరాలు**

**కర్నూలులో ప్రైవేట్ బస్సుపై రాళ్లతో దాడి చేసిన అభిమానులు**

**ఘటనలపై కేసు నమోదు చేసి, సీసీటీవీ ఫుటేజీతో దర్యాప్తు**

ఐపీఎల్ 2026 ఫైనల్‌లో గుజరాత్ టైటాన్స్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) విజయం సాధించడంతో తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో సంబరాలు శ్రుతిమించాయి. అభిమానుల ఆనందం అదుపుతప్పి, పౌర స్పృహ లోపించడంతో కొన్నిచోట్ల ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ఈ ఘటనలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆదివారం రాత్రి కర్నూలులో వందలాది మంది ఆర్సీబీ అభిమానులు జెండాలు, బ్యానర్లతో రోడ్లపైకి వచ్చి హంగామా సృష్టించారు. దీంతో భారీగా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. పరిస్థితి అదుపు తప్పుతున్న క్రమంలో ఒక గుంపు, రోడ్డు పక్కన ఆగి ఉన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుపై రాళ్లతో దాడి చేసింది. ఈ ఘటనలో బస్సు అద్దాలు ధ్వంసం కాగా, లోపలున్న ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, దాదాపు గంటపాటు శ్రమించి ఆందోళనకారులను చెదరగొట్టారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఇలాంటి ఘటనే హైదరాబాద్‌లోనూ చోటుచేసుకుంది. సచివాలయం, ట్యాంక్ బండ్, ఎస్ఆర్ నగర్, కూకట్‌పల్లి, డీఎల్ఎఫ్ గచ్చిబౌలి వంటి కీలక ప్రాంతాల్లో అభిమానులు పెద్ద సంఖ్యలో గుమిగూడి సంబరాలు జరుపుకున్నారు. కొన్నిచోట్ల పరిస్థితి అదుపు తప్పడంతో పోలీసులు స్వల్పంగా లాఠీచార్జ్ చేసి జనాలను చెదరగొట్టి, ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## రాజమౌళి సినిమాకు విరామం.. హైదరాబాద్‌లో ప్రియాంక రిలాక్స్





'వారణాసి' సినిమా షూటింగ్ నుంచి ప్రియాంక బ్రేక్

స్విమ్మింగ్ పూల్‌లో సేదతీరుతూ ఫొటోలు పంచుకున్న నటి

ఐపీఎల్ ఫైనల్‌లో =జదీకి మద్దతుగా సోషల్ మీడియాలో పోస్ట్

నేరేడుపళ్లు తింటూ ఆదివారాన్ని ఆస్వాదించిన గ్లోబల్ స్టార్

గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా తన బిజీ షెడ్యూల్ నుంచి కాస్త విరామం తీసుకున్నారు. ప్రస్తుతం దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేశ్‌బాబు సరసన 'వారణాసి' అనే భారీ చిత్రం కోసం ఆమె హైదరాబాద్‌లో షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో ఆదివారం కాస్త సమయం దొరకడంతో పూర్తి రిలాక్స్ మోడ్‌లోకి వెళ్లారు. తన సండే సరదాలను సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు.ఆదివారం సాయంత్రం ప్రియాంక తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫొటోలు, వీడియోలను పోస్ట్ చేశారు. స్విమ్మింగ్ పూల్‌లో సేదతీరుతున్న దృశ్యాలు, ఫేస్ మాస్క్‌తో స్కిన్‌కేర్ తీసుకుంటున్న ఫొటో, నేరేడు పళ్లు తింటున్న క్షణాలను ఆమె షేర్ చేశారు. "ఆదివారం అంటే ఇలా ఉండాలి.. ఇక వేసవి కోసం సిద్ధం" అనే క్యాప్షన్‌ను ఈ పోస్ట్‌కు జోడించారు. అంతేకాకుండా, అరుదైన నీలి రంగులో కనిపించి వార్తల్లో నిలిచిన పౌర్ణమి చంద్రుడి ఫొటోను కూడా ఆమె పంచుకున్నారు. ప్రియాంకకు క్రికెట్ అంటే ఎంత ఇష్టమో మరోసారి రుజువైంది. తన సోషల్ మీడియా స్టోరీస్‌లో పెద్ద స్క్రీన్‌పై ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌ను చూస్తున్న ఫొటోను షేర్ చేశారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ)కు మద్దతుగా ఒక స్టిక్కర్‌ను జోడించి, "ఫైనల్ చూడకుండా ఎలా ఉంటాం" అని రాసుకొచ్చారు. గత కొన్ని నెలలుగా ప్రియాంక తన వృత్తిపరమైన కమిట్‌మెంట్ల కోసం అమెరికా, భారత్ మధ్య ప్రయాణిస్తూనే ఉన్నారు. 'వారణాసి' షూటింగ్‌తో పాటు పలు అంతర్జాతీయ ప్రాజెక్టులతోనూ ఆమె బిజీగా ఉన్నారు.

## ప్రేక్షకులు దేవుళ్లు.. సినిమా ఓ సేవ: జాన్వీ కపూర్

సోషల్ మీడియా రివ్యూలనూ పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడి

ప్రేక్షకుల అభిప్రాయాలే తమని రాటుదేలుస్తాయని వ్యాఖ్యలు

నిజాయతీగా తీసే సినిమాలకు ఆదరణ ఖాయమని ధీమా

జాన్వీ హీరోయిన్‌గా నటించిన 'పెద్ది' జూన్ 4న విడుదల

సినిమా చూసే ప్రేక్షకులు దేవుళ్లతో సమానమని త్వరలో విడుదల కానున్న 'పెద్ది' సినిమా హీరోయిన్ జాన్వీ కపూర్ అభిప్రాయపడింది. సినిమా తీయడం వారికి చేసే ఓ గొప్ప సేవ అని వ్యాఖ్యానించింది. వారి అభిప్రాయాలే నటీనటులను మరింత రాటుదేలేలా చేస్తాయని తెలిపింది.

అవే మమ్మల్ని మెరుగుపరుస్తాయి

ప్రేక్షకులను అలరించడానికే తాము నిరంతరం శ్రమిస్తామని జాన్వీ పేర్కొంది. సోషల్ మీడియాలో కొందరు సినిమా చూడకుండానే పెదవి విరుస్తుంటారని, అయినా వారి అభిప్రాయాలను తాము పూర్తిగా కొట్టిపారేయలేమని చెప్పింది. ప్రేక్షకుల అభిప్రాయాలు ఎంత కఠినంగా ఉన్నా.. అవి తమ పనితీరును మెరుగుపరుచుకోవడానికి ఎంతో సాయపడతాయని వివరించింది.

నిజాయతీ ఉంటే సినిమా ఆడుతుంది

మంచి ఉద్దేశంతో పూర్తి హార్డ్ వర్క్‌తో, నిజాయతీగా తీసే ఏ సినిమా అయినా కచ్చితంగా ప్రేక్షకులకు చేరుతుందని జాన్వీ ధీమా వ్యక్తం చేసింది. జనం తొందరగా ఒక అంచనాకు వచ్చేసినప్పటికీ సినిమాలో దమ్ముంటే ఆదరిస్తారని చెప్పింది. ప్రేక్షకులు ఇచ్చే ప్రతి ఫీడ్‌బ్యాక్‌ను మనస్ఫూర్తిగా స్వీకరిస్తానని స్పష్టం చేసింది.

'పెద్ది'పై నమ్మకం

బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా వస్తున్న 'పెద్ది' సినిమాలో జాన్వీ నటించిన విషయం తెలిసిందే. ఈ భారీ చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇందులో శివరాజ్‌కుమార్, బొమన్ ఇరానీ, జగపతిబాబు వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. బాలీవుడ్‌లో ఇటీవల వరుణ్ ధావన్‌తో కలిసి 'సన్నీ సంస్కారీ కీ తులసీ కుమారీ' సినిమాలో మెరిసిన ఈ భామ 'పెద్ది' ఎంతో నమ్మకంతో ఉంది.





# 'మగధీర' సెట్స్‌లో రామ్ చరణ్ అల్లరి.. ఫన్నీ సీక్రెట్ బయటపెట్టిన కాజల్ అగర్వాల్!

షూటింగ్ కు తన గుర్రం బదల్ ను చరణ్ తెచ్చాడన్న కాజల్

ఆ గుర్రంపై తనను తిప్పేవాడని వెల్లడి

బదల్ అని గట్టిగా పిలుస్తూ తనను టీజ్ చేసేవాడన్న కాజల్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ కాంబినేషన్‌లో వచ్చిన 'మగధీర' చిత్రం తెలుగు సినిమా చరిత్రలోనే ఒక ట్రెండ్ సెట్టర్‌గా నిలిచింది. దర్శకధీరుడు రాజమౌళి విజువల్ వండర్‌గా తెరకెక్కించిన ఈ సినిమా ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసింది. అయితే, ఈ సినిమా షూటింగ్ సమయంలో సెట్స్‌పై జరిగిన ఒక క్రేజీ అండ్ ఫన్నీ సీక్రెట్‌ను కాజల్ అగర్వాల్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో బయటపెట్టింది.షూటింగ్ గ్యాప్‌లో రామ్ చరణ్ తనను ఎలా ఆటపట్టించేవాడో కాజల్ గుర్తుచేసుకుంది. మగధీర సినిమాలో గుర్రపు స్వారీ సీన్లు ఎంతగా ఆకట్టుకున్నాయో తెలిసిందే. ఆ సమయంలో రామ్ చరణ్ తన సొంత గుర్రం 'బదల్'ను షూటింగ్‌కు తీసుకువచ్చాడు. షూటింగ్ బ్రేక్‌లో తనను ఆ గుర్రంపై ఊరేగించడం ఒకెత్తయితే, ఆ తర్వాత చరణ్ చేసిన అల్లరి మరో ఎత్తు అని కాజల్ పేర్కొంది.సెట్‌పై తాను ఎప్పుడు కనిపించినా రామ్ చరణ్ తన గుర్రం పేరు "బదల్.. బదల్" అని పదేపదే గట్టిగా పిలుస్తూ తనను టీజ్ చేసేవాడని చెప్పుకొచ్చింది. ఆ టైంలో చరణ్ చేసిన ఫన్నీ కామెంట్లు, ఆటపట్టించిన విధానం ఇప్పటికీ తన గుండెల్లో అలాగే గుర్తుండిపోయాయని కాజల్ ఆనందం వ్యక్తం చేసింది. కాగా, ప్రస్తుతం రామ్ చరణ్ తన తాజా చిత్రం 'పెద్ది' ప్రమోషన్స్‌తో ఫుల్ బిజీగా ఉన్నాడు. ఈ మోస్ట్ అవేటెడ్ చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com